www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -210 ఆదివారం 2 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disitrcts

## కాశీబుగ్గ ఆలయంలో విషాదం

# తొక్కిసలాట

# 9 మంది మృతి





## శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి..పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

### రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ

## ఆస్పత్రిని సందర్శించిన మోడీ



**రాయ్‌పూర్, నవంబర్ 01:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసేలేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ మిగతా2లో...

## ఎన్డీయేవి విభజన రాజకీయాలు

### సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు

### ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



**పాట్నా, నవంబర్ 01:** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మిగతా2లో...

## కారు షెడ్డుకు పోయింది...

●బిల్లా రంగాలు ఆటో ఎక్కారు ●బోరబండలో సిఎం రేవంత్ కార్నర్ మీటింగ్



**హైదరాబాద్,నవంబర్ 01,ప్రజావినికిడి,** :జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మిగతా2లో...




## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్

# చేయడం ఖాయం

- అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన
- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**నవంబర్ 01,ప్రజావినికిడి,:** అహనా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి మిగతా2లో...



### పాక్‌కు అనుకూలంగా

## సిఎం వ్యాఖ్యలు

### కాంగ్రెస్‌ది ముందు నుంచీ ఇదే ధోరణి

### ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 01,ప్రజావినికిడి,** పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. మిగతా2లో...

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం - ఐదేళ్ల మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర - బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం - కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్




**హైదరాబాద్‌నవంబర్ 01ప్రజావినికిడి, :** అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ మిగతా2లో...



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### - కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

**హైదరాబాద్, నవంబర్ 01,ప్రజావినికిడి,** :తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ మిగతా2లో...

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

**శ్రీకాకుళం, నవంబర్ 01,ప్రజావినికిడి, :** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ౯÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

## కాంగ్రెస్ అభయహస్తం కాదు...భస్మాసుర హస్తం

**● జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎంపి రఘునందన్**

**హైదరాబాద్,నవంబర్ 01,ప్రజావినికిడి, :**అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తాం అన్నారు.. ప్రజా దర్బార్ నిర్వహించడానికే కాంగ్రెస్ కు చేతకాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతి రూ. లక్ష కోట్లు కక్కిస్తాం అన్నారు..? ప్రజలకు పంచుతాం అన్నారు..? ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించిన మొత్తం డబ్బు ఎంతో..? ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 111 వెనక లక్షల కోట్ల కుంభకోణం అన్నారు.. అది ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ 30 శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రస్తుతం ఎంత కమిషన్ నడుస్తుంది ముఖ్యమంత్రి చెప్పాలి? అని నిలదీశారు. కాంగ్రెస్ అభయ హస్తం కాదు.. ఆది భస్మాసుర హస్తమని జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మానిఫెస్టోలో మొదటి పేజీనే అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రం ఒక్క నియోజక వర్గంలో గంటేడు జాగా స్మశాన వాటిక కు ఇవ్వలేదన్నారు. కానీ షేక్ పేట్‌లో కబ్రస్థాన్‌కు ఆగమేఘాల మీద లాండ్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని కబ్రస్థాన్ లో పెట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.. కంటోన్మెంట్ అభివృద్ధికి రూ.4 వేల కోట్లు ఇచ్చారని ముఖ్యమంత్రి చెబుతున్నారని చెప్పారు.. అవి ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎంఐఎం ఎవరి కోసం ప్రచారం చేస్తుంది.. జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.



## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

## ఎన్డీయేవి విభజన రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహద పడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియా తో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

**హైదరాబాద్,నవంబర్ 01,ప్రజావినికిడి,::** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## కారు షెడ్డుకు పోయింది...

(మొదటి పేజీ తరువాయి)

పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎంఅన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డల కు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు సీఎం రేవంత్. సిఎం వెంట ప్రచారంలో నవీన్ యాదవ్, మంత్రి అజారుద్దీన్ ఉన్నారు.

## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

**● గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్ 01ప్రజావినికిడి,**ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్‌లో పర్యటించిన మంత్రి.. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదేళ్ల పాలనలో జూబ్లీహిల్స్‌లో భారాస ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేక పోయిందని ఆరోపించారు. తమ అభ్యర్థి నవీన్‌కుమార్‌ను గెలిపిస్తే.. మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. భాజపా, భారత రాష్ట్ర సమితిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 2 నవంబర్ 2025

# పారిశుద్ధ్య నివారణలో మరో ముందడుగు
# మున్సిపాలిటీకి కొత్త యాంత్రిక వాహన సేవలు

**రూ.55 లక్షలతో జెట్టింగ్,స్వీపింగ్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటీ పారిశుద్ధ్య నివారణ కార్యక్రమాల్లో నూతన ఒరవడిని సృష్టిస్తూ మరో విప్లాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం ఉదయం స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో రూ.50 లక్షల నిధులతో డ్రైనేజ్ పైపులను శుభ్రపరిచే జట్టింగ్ వాహనంతో పాటు పట్టణంలో ముఖ్యమైన విధులను శుభ్రపరచేందుకు రూ 5 లక్షల విలువైన స్వీపింగ్ వాహనాలను ఎమ్మెల్యే శంకర్ లాంచనంగా ప్రారంభించారు.స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య తదితర ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమంలో పురోహితుడు రవి శర్మ నూతన వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,నియోజకవర్గంలో మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో వెసులుబాటు కల్పించి నూతన విప్లవత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతుందని ఎమ్మెల్యే అన్నారు. నిధులు ఖర్చుకు వెనకాడకుండా అవసరమైన నిధులను కేటాయించి అనేక పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కోట్లాది రూపాయలు నిరంతరంగా ఖర్చు చేస్తూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.మ్యాన్ పవర్ పైనే ఆధారపడకుండా ఇంకా నూతన మార్పులకు శ్రీకారం చుడుతూ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చి డ్రైనేజీ పనులు నిర్వీర్యం అయినప్పుడు వాహనాలను వాడిని శుభ్రం చేసి సమస్యను పరిష్కారం చేసేందుకు జట్టింగ్ వాహనం ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో ముఖ్యమైన విధులను శుభ్రం చేయడానికి స్లీపింగ్ మిషన్ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు.మరిన్ని అవసరమైన వాహనాలను వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.మున్సిపల్ సిబ్బందికి ఏలాంటి కష్టం రాకుండా బాగా సమస్యాత్మకమైన పనులను నివారించేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నూతన వాహనాలు సమకూర్చడంతో మున్సిపల్ కమిషనర్ తదితర సిబ్బంది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత కృష్ణారెడ్డి,సయ్యద్ ఖదీర్,ముబారక్ అలీఖాన్,కొప్పుల ప్రవీణ్,నలముని శ్రీధర్,మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి,గడ్డమీది రమేష్, లింగారెడ్డిగూడెం అశోక్,నడికూడ యాదగిరి యాదవ్,ఆర్ ఎన్ రాజు,దిలీప్,గోద మాధవులు,నిరటి వాసు, రవి,వీర్లపల్లి అన్వర్,మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## చేగూర్ గ్రామంలో నెలకొల్పిన కన్హా శాంతి వనంలో ఉన్న
# నిషేధిత భూముల వివరాలు ఇవ్వండి

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నందిగామ మండల పరిధిలోని చేగురు గ్రామంలో ఉన్న నిషేధిత భూములకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు సమాచార హక్కు చట్టం ద్వారా నందిగామ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. నందిగామ మండలంలోని చేగురు గ్రామంలో ఏర్పాటైన కన్హా శాంతి వనంలో నిషేదిత భూములు ఉన్నాయనే అభియోగాలు ఉన్నాయని తన దరఖాస్తులో పేర్కొన్నారు. తాను కాంగ్రెస్,తెలుగుదేశం పార్టీ హయాంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు స్మశాన వాటికలు,గైరాన్ భూములు,సీలింగ్,భూధాన్,అసైన్డ్ భూములు ఉండేవన్నారు. అవి కాస్త ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపణల నేపధ్యంలో చేగురు గ్రామంలోని చెరువులు,కుంటలు,వాగులు, అసైన్డ్,భూదాన్,ఇనాం దస్తు గర్ధా భూములు కన్హా శాంతి వనంలో ఉన్నట్లయితే సమాచార హక్కు చట్టం ద్వారా తెలియజేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఏకంగా కన్హ శాంతివనం వివరాలు%శ్రీ% అత్యంత ధైర్యంగా అడగడం పట్ల సంచలనం రేకెత్తిస్తుంది. అనునిత్యం దేశ రాష్ట్ర విదేశీ ప్రముఖులతో విరాజిల్లుతున్న శాంతివనం పై కన్నెత్తి చూడడానికి కూడా చాలామంది వెనకడుగు వేస్తారు. కానీ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ప్రశ్నించడం గమనార్హం.

# పదేళ్ల విధ్వంస పాలనకు..
# రెండేళ్ల వికాస పాలనకు మధ్య యుద్ధం

**షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ - జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో ఎమ్మెల్యే శంకర్‌కలిసి భారీ ప్రచారం**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పదేళ్ల విధ్వంస పాలనకు..రెండేళ్ల వికాస పాలనకు మధ్య జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నిక అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్,అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీతో కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక నేతలు, షాద్ నగర్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున యూసుఫ్ గూడలోని మల్లికార్జున దేవాలయంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా 246 నుండి 251వరకు ఆరు భూతులలో వరుసగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా నవీన్ యాదవ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలను ఆయా బస్తీలలో కలుసుకొని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి పూర్తి భరోసా కల్పించారు.గెలిస్తే ఏం జరుగుతుందో ఎంత అభివృద్ధి జరుగుతుందో కళ్ళకు కట్టినట్టు వారు వివరించారు.



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..జూబ్లీహిల్స్ గెలుపు బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదే అని అన్నారు.ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలి కాబట్టే నవీన్ యాదవ్‌ను పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిందని వెల్లడించారు.నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ప్రజల మధ్యనే ఉంటారన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించే వ్యక్తి కావాలని నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని విమర్శించారు.ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 40 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకొచ్చారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పదేళ్ల పాలనలో ఎలా జరిగిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.రాష్ట్రాన్ని డ్రగ్స్ మయంగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని వ్యాఖ్యలు చేశారు. యువతను మత్తుకు బానిస చేశారని ఆరోపించారు.నవీన్ యాదవ్‌ను గెలిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 85 శాతం బీద జనం ఉన్నారని..కాంగ్రెస్ గెలిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు.రాహుల్ గాంధీ ఆశయం మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కుల సర్వే నిర్వహించామన్నారు.బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని ప్రకటించిందని తెలిపారు.సర్వేల ఆధారంగా జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తల కృషితో 50 వేలకు పైగా మెజార్టీతో నవీన్ యాదవ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్‌ను గెలిపించి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## పథకాలను రద్దుచేస్తామన్న రేవంత్ రెడ్డికి
# జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్తారు..

**ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ గెలుపుకోసం ఎన్నికల ప్రచారం**





**జూబ్లీహిల్స్ప్రజావినికిడి,**
జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని పథకాలను రద్దు చేస్తాం అని ఎన్నికల సందర్భంగా జూబ్లీహిల్స్ లోని రోడ్ షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జూబ్లీహిల్స్ ప్రజలు గమనిస్తున్నారని ఓటు వేయకుంటే పథకాలను రద్ద చేస్తారా? ఇదేనా ఒక ముఖ్యమంత్రి ఇచ్చే సందేశం అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సందర్భంగా అన్నారు.సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ కు ఓటు వేయకుంటే పథకాలను రద్దు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి సింద్ధంగా ఉన్నామని జూబ్లీహిల్స్ ప్రజలు తెలుపుతున్నారని అన్నారు.ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్,భూత్ ఇన్చార్జులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెలూన్ కార్మికుల క్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
కేటీఆర్ పిలుపు మేరకు సోమాజిగూడ డివిజన్‌లో సెలూన్ విజిట్ కార్యక్రమం
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు పిలుపు మేరకు సోమాజిగూడ డివిజన్‌లో సెలూన్ విజిట్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె సెలూన్ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ హయాంలో కృషి చేసిందని,ఈ ప్రభుత్వం చిరు వ్యాపారులని పట్టించుకున్న పాపాన పోలేదని రాబోయే రోజుల్లో ఓటే ఆయుధంగా భావించి కారు గుర్తుకు ఓటు వేసి ఈ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని అంతేకాకుండా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

# తమ హెూటల్ పేరు, ప్రఖ్యాతులు అప్రతిష్ఠ పాలు చేసేందుకే కుట్ర..

**డైమండ్ బావర్చి నిర్వాహకుడు,యజమాని శివ స్పష్టం..**



**ప్రజావినికిడి,(షాద్‌నగర్):** షాద్ నగర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన డైమండ్ బావర్చి హెూటల్‌పై సోషల్ మీడియాలో ప్రచారమైన “బిర్యానీలో పురుగు” వీడియో సంచలనంగా మారింది.అయితే, ఈ ఘటనపై హెూటల్ నిర్వాహకుడు శివ మీడియా సమావేశం నిర్వహించి తాను పూర్తిగా నిర్దోషినని,ఇది తనపై పన్నిన కుట్ర అని స్పష్టం చేశారు.వేడి వేడి బిర్యానీలో బతికే పురుగు వస్తుందా.? అని ప్రశ్నించారు. శివ మాట్లాడుతూ,మా హెూటల్‌పై ప్రజల్లో అవిశ్వాసం కలిగించేందుకే కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఇది పూర్తిగా ప్రణాళికబద్ధమైన కుట్ర.మేము రోజూ వందలాది కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందిస్తాం.ఒక్కసారి కూడా ఇలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.శుక్రవారం అర్ధరాత్రి సుమారు 10.30 గంటలకు ఒక వినియోగదారుడు బిర్యానీ పార్సల్ తీసుకెళ్లాడు.కానీ ఎటువంటి ఫిర్యాదు లేకుండా వెంటనే సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసి మా ప్రతిష్ఠకు నష్టం కలిగించే ప్రయత్నం చేశారు.మేము ప్రతీ గంటకు ఒక అండ బిర్యానీ విక్రయించే స్థాయిలో ఉన్న హెూటల్.ఆహార నాణ్యత,పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ లేదు.అన్ని ఫుడ్ సేఫ్టీ నియమాలను కచ్చితంగా పాటిస్తున్నామని చెప్పారు.గతంలో నేను ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్నాను.అదే సమయంలో కొందరు వ్యక్తులు ప్రకటనల కోసం నా వద్దకు వచ్చారు. ఇవ్వకపోవడంతో ఇప్పుడు ప్రతీకార దాడి రూపంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.మా వద్ద సీసీ ఫుటేజ్‌లన్నీ ఉన్నాయి.వాటిల్లో నిజం బయటపడుతుంది. దీనిపై పరువు నష్టం దావా కింద స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని స్పష్టం చేశారు.ప్రస్తుతం డైమండ్ బావర్చి హెూటల్ నాలుగు బ్రాంచ్‌లతో విజయవంతంగా కొనసాగుతోంది.మా ఎదుగుదల చూసి అసూయ పడిన కొందరు ఈ కుట్రకు పాల్పడ్డారు.ఎవరికైనా సందేహం ఉంటే ఎప్పుడైనా వచ్చి తనిఖీ చేసుకోవచ్చు. మా వంటశాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా హైజినిక్ ప్రమాణాలను అమలు చేస్తామన్నారు.ప్రజలు నిజానిజాలు తెలుసుకుని,సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న దుష్ప్రచారాలకు నమ్మకూడదని.మా హెూటల్ ప్రతిష్ఠను కాపాడుకునేందుకు న్యాయపరంగా పోరాడుతామని ధీమా వ్యక్తం చేశారు.



# లింగారెడ్డిగూడ గ్రామవాసి ఆర్ సైదులు కు ప్రతిష్టాత్మక డాక్టరేట్





CONFIDENTIAL SECTION
EXAMINATION BRANCH
NO. 1053/Ph.D/Exams/2025

OSMANIA UNIVERSITY
HYDERABAD-500 007,T.S.
Dated: 25 Oct, 2025

PRESS NOTE

The following candidates who had presented the Thesis on the subject mentioned against each for the degree of Ph.D are declared qualified for the award of Degree of Doctor of Philosophy (Ph.D.) of Osmania University, Hyderabad.

Ph.D.

| S.N | Reference No. | Name of the Candidate/ Father Name | Subject | Thesis Title | Supervisor/ Regn. Date |
|---|---|---|---|---|---|
| 1 | PHD46344 | Mr. Saidulu R S/o. Sarwaiah | Electrical Engineering | Enhanced Control Topology for Grid Connected PV System Under Harmonic Distortions and Unbalance Conditions | Prof. P Venkata Prasad Dept. of EEE, CBIT(A), Hyd./Co-Supervisor: Prof. M Manjula, Dept. of Ele. Engg., OU., Hyd. (10/04/2017) |

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫారుక్ నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన రణపంగ సైదులు కి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రదానం."సౌర ఫలకల ద్వారా ఉత్పత్తైన విద్యుత్ ను గ్రిడ్ కి అనుసంధానం చేయడం" లో ఉన్న సమస్యల పరిష్కారంలో పరిశోధనకు ఈయన సమర్పించిన థీసిస్ కి ఈ డాక్టరేట్ లభించింది. ఈయన తన పరిశోధన లో భాగంగా పలు జాతీయ జర్నల్స్ లో పలు పత్రాలను సమర్పించారు.

## మృతుడు జశ్వంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**వాజేడు నవంబర్ 2,ప్రజావినికిడి,** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన బొల్లె జశ్వంత్ (13) బోయిరాల మడుగు వాగులో పడి గత ఆదివారం మృతి చెందిన సంగతి తెలిసిందే మృతుని తల్లిదండ్రులకు 25 కేజీల బియ్యం 7,400 రూపాయలు వాజేడు మండల భవన నిర్మాణ కార్మికులు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వాజేడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోటా నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు కాటా రామచంద్రరావు కూనరపు సతీష్ రాజు మునేష్ పేట నర్సయ్య కాట మహేష్ భవన నిర్మాణం యొక్క కార్మికులు పాల్గొన్నారు

## కేటీఆర్ ర్యాలీ,రోడ్ షోలను విజయవంతం చేద్దాం..

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కేటీఆర్ రోడ్ షో ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం**

**సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి సబితాఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**





**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ఈనెల 4వ తేదీన సోమాజిగూడ డివిజన్ లో జరుగు కేటీఆర్ ర్యాలీ అలాగే రోడ్ షోలను కలిసికట్టుగా విజయవంతం చేద్దామని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమాజిగూడ డివిజన్ మరియు భూత్ స్థాయి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు మహేష్ యాదవ్,శేఖర్,ప్రభుదాస్,దేవేందర్ రెడ్డి,నాయకులు అప్పు ఖాన్,డివిజన్ నాయకులు,భూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం..



**ప్రజావినికిడి,(రాజేంద్ర నగర్):** రేపు అనగా 2,11,25 12:30 గంటలకు రాజేంద్రనగర్ లోని సిపిఐ ఆఫీసులో సమావేశంసిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరుగుతున్న సందర్భంగా మహిళా సమైక్య ముఖ్య నాయకుల అట్లాగే కౌన్సిల్ కార్యవర్గం విస్తృత స్థాయి,సమావేశం పెట్టడం జరుగుతుంది. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగన్నగారు అట్లాగే,భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి హాజరవుతారు కాబట్టి రంగారెడ్డి జిల్లా లోని మహిళా సమాఖ్య నాయకులు తప్పనిసరి పాల్గొనాలని విజ్ఞప్తి రాష్ట్రం వాళ్లు మన జిల్లాకి లక్ష రూపాయల కోట ఇవ్వడం జరిగింది అట్లాగే ముగింపు బహిరంగ సభకి జన సమీకరణ వీటిపైన చర్చ జరుగుతుంది కాబట్టి తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరుతున్నాము రంగారెడ్డి ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.మంజుల ఉపాధ్యక్షులు వీకమల లక్ష్మీ రెడ్డి జిల్లా నాయకులు వరలక్ష్మి, జిల్లాలో ఉన్న మహిళా నాయకులకు కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేయుచున్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**భక్తులకు అన్నదానం చేసిన లింగారం రాజు గౌడ్ మౌనిక దంపతులు**





**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు,రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఏఈ సాయికిరణ్,శానిటేషన్ అధికారి సాయిబాబా శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాశిరెడ్డిగూడ గ్రామానికి చెందిన లింగారం రాజు గౌడ్ మౌనిక దంపతులు వారి కుమార్తె అక్షయ పుట్టినరోజు సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన లింగారం రాజు గౌడ్ మౌనిక,అక్షయ లను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన భక్త బృందం మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో భారతదేశంలో అతిపెద్ద విద్యాప్రదర్శన.

**ఆహ్వానమందుకున్న షాద్ నగర్ వాసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి.**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నవంబర్ 18నుంచి20 తేదీ మధ్యన జరిగే ఆసియాలోనే ప్రముఖమైన భారతదేశంలోని అతి పెద్దదైన సమీకృత విద్యా ప్రదర్శన ఢిల్లీలో ద్వారక లో యశోభూమి (ఐఐ సీసీ) ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ మరియు ఎక్స్ పో సెంటర్లో,డిడాక్ ఇండియా ఆధ్వర్యంలో జరగనుంది. ఈ అతిపెద్ద విద్యా ప్రదర్శనకు షాద్ నగర్ కు చెందిన రాజేంద్రనగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి కి ఆహ్వానము అందిందని తెలపడం జరిగింది అని ఒక ప్రకటనలో తెలిపాడు.దీనికి ప్రపంచంలోని అనేక దేశాల నుంచి,ఆయా విద్యాసంస్థలు వారి ప్రతినిధులను పంపిస్తాయి.అలాగే భారతదేశంలోని ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు హాజరవుతారు.ఇందులో అత్యధిక విద్యా ప్రమాణాలు తో బోధించే పరికరాలు, పద్ధతులు,ఉత్పత్తులు మరియు విద్యా పరిష్కారాలు చూపే విధంగా ఈ ప్రదర్శన ఉంటుంది.ఇందులో అన్ని రకాల విద్యాసంస్థలకు,విద్యా అంశాలకు సంబంధించి ఆధునిక విద్యా విధానాలు మరియు సాంకేతికత సాయంతో బోధించే ప్రదర్శనలు ఉంటాయి. ఇవన్నీ కూడా ప్రపంచ దేశాల్లో,భారతదేశ విద్యాసంస్థల్లో,విద్యా ప్రమాణాల పెంపుకు ఉపయోగపడతాయి. దీని ద్వారా భారతదేశంలో ఎలాంటి విద్యాసంస్థల్లోనైనా అభిరుచి ఉంటే ప్రపంచ విద్యా ప్రమాణాలు అందుకోవాలి అనుకునే వారికి, ప్రపంచ తరగతి గదులను సమకూర్చుకోవడానికి ఉపయోగపడే విధంగా ఎన్నో పరిష్కార మార్గాలు ఇక్కడ ప్రదర్శిస్తారు.నీతి అయోగ్,కేంద్ర విద్యా విభాగం లాంటి వాటి,వివిధ దేశాల సపోర్టుతో ప్రతి సంవత్సరం ఈ ప్రదర్శన ఉంటుంది.ఇందులో విద్యా ప్రదర్శనలు,కాన్ఫరెన్స్ లు, వర్క్ షాప్ లు కలిగి ఉంటుంది ఇలాంటి గొప్ప విద్యాసదస్సులో పాల్గొనే అవకాశం రావడం తన వృత్తిలో ఎంతో ప్రోత్సాహాన్ని,ఆధునికతను అందిస్తుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తెలిపారు అలాగే కాన్ఫరెన్స్ లో అవకాశం వస్తే తెలంగాణ ఉన్నత విద్యలో వచ్చిన,వస్తున్న, రావాల్సిన మార్పుల గురించి ఆ జాతీయ స్థాయి వేదికలో వివరిస్తానని చెప్పడం జరిగింది.

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన, డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీలు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ.సి.టి.సి (ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్)ను,క్షయ పరీక్ష ల్యాబ్ ను,జనరల్ ల్యాబ్ ను పి.పీ యూనిట్ ను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు.ఐసిటిసి సెంటర్లో,జనరల్ పేషెంట్ల పరీక్ష రిజిస్టర్ ను గర్భవతులకు నిర్వహించే పరీక్ష యొక్క రిజిస్టర్ ను,పరిశీలించారు.క్షయ వ్యాధి ల్యాబ్ లో నిర్వహించే పరీక్షలను పరిశీలించి,క్షయ వ్యాధి సూపర్వైజర్ యొక్క రిజిస్టర్ ను పరిశీలించి,రిజిస్టర్ లో పేషంట్ల అందరి యొక్క వివరాలను ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని హెచ్చరించారు.క్షయ వ్యాధి నీ పరిశీలించే ల్యాబ్ లోని రిజిస్టర్లను, ప్రతి వారము పరిశీలించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి కి తెలియజేశారు. తదుపరి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని జనరల్ ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించి సిబ్బందిని మెచ్చుకున్నారు. తదుపరి పి.పి యూనిట్ యొక్క సిబ్బందితో మాట్లాడుతూ,వారి యొక్క విధి నిర్వహణలో నిర్వహించే ప్రోగ్రామ్ యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈరోజు ఔట్రిచ్ ఏరియాలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు,ఐసిటిసి కౌన్సిలర్ శ్యాంసుందర్,క్షయ వ్యాధి సూపర్వైజర్లు షఫీ,రవికుమార్ , ల్యాబ్ టెక్నీషియన్ సలాం ఖాన్, మరియు పి.పి యూనిట్ సిబ్బంది స్టాఫ్ నర్స్ వినీత,రవి కుమార్ ఆశాలు ఈ కార్యక్రమంలో ఉన్నారు.



# జూబ్లీహిల్స్ ఎలక్షన్లో భాగంగా ప్రచారంలో పాల్గొన్న చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**జూబ్లీహిల్స్ప్రజావినికిడి**

జూబ్లీహిల్స్ ఎలక్షన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు,వెంగలరావు డివిజన్ ఇంచార్జ్,ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి టీ స్టాల్స్ దగ్గర, టిఫిన్ సెంటర్స్ దగ్గర కామన్ పబ్లిక్ తో, యువకులతో, మహిళలతో 'మాట ముచ్చట' కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ అరుణ





**ప్రజావినికిడి,(నాగోల్):**
శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ లీవ్స్ విల్లాస్ లో వరద నీటి కాలువ పైపులైను పక్కన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ పనులు సుమారు ?58 లక్షల వ్యయంతో జరుగుతున్నాయి.

ఈ కార్యక్రమాన్ని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,కాలనీలో వర్షాకాలంలో ఎదురయ్యే వరద నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ పనులు ప్రారంభించామని, త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేస్తామనీ తెలిపారు.
అలాగే డ్రైనేజీ,లైటింగ్ వంటి సదుపాయాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజల సహకారంతో నాగోల్ డివిజన్‌ను మరింత అభివృద్ధి చెందేలా చేస్తామని ఆమె అన్నారు.
ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి,జనరల్ సెక్రటరీ సీతారాం రెడ్డి ,ట్రెజరర్ దీపక్ నాయుడు, కాలనీ సభ్యులు హాయ్ శ్రీనివాస్,మోహన్ రెడ్డి, సుదర్శన్ రావు, శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన.

## రాష్ట్ర మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్న బిఆర్ఎస్ నాయకులకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి,రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.శనివారం నాడు మాజీ మంత్రి,కాంగ్రెస్ నేత పిజేఆర్ తల్లితండ్రుల పేరు కలిగిన శివమ్మ, పాపిరెడ్డి హిల్స్‌లో మంత్రి పొంగులేటి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ,గతంలో పిజేఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన తర్వాత ఇంతవరకు మళ్లీ అటువంటి అభివృద్దే లేదని అన్నారు.ధనిక తెలంగాణాను అప్పుల్లో ముంచిన గత పాలకులు పేదలకు ఇండ్లు కట్టిస్తే కమీషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను చేపట్టారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని బి ఆర్ ఎస్ నేతలు ఇప్పుడు కేవలం 20 నెలల్లో కాంగ్రెస్ ఏమీ చేయలేదంటూ సరిపోల్చుతున్నారని వారి అజ్ఞానానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని అన్నారు.ఎన్నికల తర్వాత తాను ప్రత్యేకంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి వచ్చి పేదలకు ఇండ్లపట్టాలు, ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు విడతల్లో పేదలకు ఇండ్లు మంజూరు చేస్తూ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున అందజేస్తుందని తెలిపారు.పదేళ్లు రాష్ట్రాన్ని ఈ నియోజకవర్గాన్ని దోచుకుతిన్న టిఆర్ఎస్ కు ఓట్లు అడిగే హక్కు లేదని,బిఆర్ఎస్ బిజెపి ఒకతాను ముక్కలే,గత పార్లమెంటు ఎన్నికల నుంచి వాటి మధ్య పొత్తు ఉందని అన్నారు.ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు తధ్యమని అందువల్లే బి ఆర్ ఎస్ మాజీ మంత్రులు అక్కసుతో మాట్లాడుతున్నారని, ఆ మాజీ మంత్రులు భాష సంస్కరించుకోవాలని పొంగులేటి హితవు పలికారు.ఈ ఎన్నికలతో బి ఆర్ ఎస్ నేతలు చెంప చెళ్లుమనేలా కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఎన్నికలు అయ్యాక ఈ నియోజకవర్గానికి వస్తా ఇక్కడ సమస్యలు పరిష్కరిస్తానని,తన పాదయాత్రలో పలువురు ప్రజలు చెప్పిన సమస్యలు తీరుస్తానని హామీఇచ్చారు. అంతేగాక అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో కోటి రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నియోజకవర్గం లోని ఎస్.పి.ఆర్ హిల్స్ ప్రాంతంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన వందమంది మైనార్టీ యువకులకు, మరో వంద మంది మహిళలకు కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రికి గజపూల మాల, నృత్యాలతో అక్కడి ప్రజలు స్వాగతం పలికారు.

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

## సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సాగుతున్నా

### జాగృతి జనం బాటలో అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు

కరీంనగర్,**నవంబర్ 01,ప్రజావినికిడి,**
జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర జిల్లా పరిధిలోఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటానని కవిత స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉందని కవిత తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యతని అన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం



దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీల గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం అని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవీ రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### ముంబైకి దారిమళ్లించిన పైలట్

హైదరాబాద్,**నవంబర్ 01,ప్రజావినికిడి,**
ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## నూతన బోటిక్ ను ప్రారంభించిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఆర్కేపురం):ప్రతినిధి, నవంబర్ 1,**
ఆర్కేపురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణా పురం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనిధి ఫ్యాషన్స్(బోటిక్) ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు డివిజన్ ప్రజలకు అందుబాటులో అనుకూలమైన ధరలకు మంచి నాణ్యత కలిగిన వస్త్రాలను వివిధ రకాల డిజైన్స్ ను అందిస్తున్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోప్రేటర్స్ వనజ రవీందర్ రెడ్డి,భీమ్ సింగ్,పెద్దవూర సైదులు,గోదా కళ్యాణ్,కృష్ణా రెడ్డి, శశి యాదవ్,సంతోష్, విప్లవ్,తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళి వేడుకలో మాజీ మార్కెట్ చైర్మన్



**వాజేడు,ప్రజావినికిడి,** వాజేడు సాక్షి పత్రిక విలేకరి వడ్లూరి వరప్రసాద్ కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదబోయిన బుచ్చయ్య వాజేడు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మండల యూత్ ప్రెసిడెంట్ ముడిగతిరుపతి యాదవ్, మండల ఉపాధ్యక్షులు కొత్తగట్టు సాంబశివరావు, టిఆర్ఎస్ నాయకులు అల్లి సూరి బాబు, నల్లెబోయిన సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి సునీత కి మద్దతుగా ,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**(జూబ్లీహిల్స్):ప్రతినిధి, నవంబర్1,**
జూబ్లీహిల్స్ ఎలక్షన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపుమేరకు,ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గారికి మద్దతుగా ఈరోజు ఉదయం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని వెంగలరావు డివిజన్ లో ఇంటింటి ప్రచారం చేసిన మహిళా నాయకులతో కలిసి చైతన్యపురి బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి,శైలజ,రోజా రెడ్డి నాయకులు జలంధర్,శ్రీధర్, సాయి,లల్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాగంటి సునీతమ్మని గెలిపిద్దాం

### :హెూటల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోట మహేష్ యాదవ్..



**జూబ్లీహిల్స్:ప్రతినిధి, (ప్రజా వినికిడి)**హెూటల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని చిరు వ్యాపారులను, హెూటల్ కార్మిక సోదరులను వ్యక్తిగతంగా ,కలుస్తూ , మాగంటి సునీతమ్మ గారి గెలుపుకై మీ అందరూ కలిసికట్టుగా సహకరించి, కారు గుర్తుకే ఓటేయాలని పిలుపునిచ్చారు.సునీతమ్మ గారి విజయం అంటే చిరు వ్యాపారుల అభివృద్ధి %-% కార్మికుల సంక్షేమానికి బాట! మనమంతా ఏకమై కారు ,గుర్తుకే ఓటేద్దాం సునీతమ్మను గెలిపిద్దాం అని అన్నారు.

# తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా

చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్దం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక



గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం



ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# దారిద్ర్యరహిత రాష్ట్రంగా కేరళ

**అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన**

**వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం**

**కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన**

**అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్**

**తిరువనంతపురం,నవంబర్1:** దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు. 4,394 కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షాలు పినరయి విజయన్ ప్రకటనను తప్పుబట్టాయి. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించాయి.



ప్రతిపక్ష నేత సతీశన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన భారీ మోసం అని విమర్శించారు. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. నవంబర్ 1న కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఓ చారిత్రాత్మక ప్రకటన చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 నిబంధన కింద కేరళను తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా విజయన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'ఒక శతాబ్దం క్రితం జరిగిన జాతీయోద్యమం నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన నుండే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో.. దానిని సాధించడానికి దీర్ఘమైన, తీవ్రమైన పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే ఐక్య కేరళ ఏర్పడింది. మలయాళీల కల సాకారమైంది. ఐక్య కేరళ ఆవిర్భవించి నేటికి 69 సంవత్సరాలు. కానీ ఈ సంవత్సరం కేరళ అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు, ఒక నవ యుగానికి ప్రారంభంలాంటిది. కేరళను భారతదేశంలోనే మొట్టమొదటి తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా మార్చడంలో మనం విజయం సాధించాము. ఈరోజు జరుపుకునే అవతరణోత్సవం ఓ చారిత్రాత్మకం. చరిత్రలో ఒక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. శాసనసభ అనేక చారిత్రాత్మక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్ష్యంగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే సమయంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశ మైంది. 2021లో కొత్త మంత్రిత్వశాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో తీవ్ర పేదరికన నిర్మూలన ఒకటి. శాసనసభ ఎన్నికల సమయంలో.. ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది కూడా. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో కేవలం రెండు నెలల్లో తీవ్ర పేదరికంలో నివశిస్తున్న కుటుంబాలను గుర్తించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుటుంబశ్రీ కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు సహా ఇతరులు కూడా భాగస్వాములయ్యారు. ఈ ప్రక్రియలో ప్రజాభాగస్వామ్యం కనిపించింది. మొదటగా వడక్కంచెరి మునిసిపాలిటి, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచయతీలలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించాం. సమాజంలో అన్ని వర్గాల నుండి తీసుకున్న సమిష్టి అభిప్రాయాలు, సూచనల ద్వారా లబ్దిదారుల కుటుంబాలను గుర్తించి చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించాం అని విజయన్ అసెంబ్లీలో అన్నారు. అయితే తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళను సిఎం ప్రకటించడంపై ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఇది మోసం అని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై సిఎం విజయన్ స్పందించారు. ప్రతిపక్షనేత వ్యాఖ్యలు అప్రస్తుతమని విజయన్ తోసిపుచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు భయపడు తున్నాయో అర్థంకావడం లేదని అన్నారు. ఇది ఒక చారిత్రా త్మకమైన ప్రకటన. ప్రపంచానికి తెలియజేయడానికి అసెంబ్లీలో ప్రకటించాం. ప్రతిపక్షనేత వి.డి సతిశన్ దానిని మోసం అనే అంటారు. ఎందుకంటే అది అతనికి అలవాటు అని సిఎం అన్నారు. ఈ ప్రభుత్వం తాను నెరవేర్చగల వాగ్దానాలను మాత్రమే చేస్తుంది. చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తుంది. ఇప్పుడు ఇప్పటికే సాధించిన వాటిని నిలబెట్టుకోవడానికి చర్యలు తీసుకుంటాము అని విజయన్ పేర్కొన్నారు. ుాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు.. చారిత్రాత్మక ప్రకటన చేసిన రోజున.. నేడు ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించడాన్ని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ఎం.బి రాజేష్ విమర్శించారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. చరిత్ర ప్రతిపక్షాన్ని దోషులుగా ప్రకటిస్తుంది అని అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ 2.0కు సిద్దంగా ఉన్నాం



## పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

**భోపాల్,నవంబర్1:** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెప్టెనెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికా దళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు.భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## కార్తీక ఏకాదశితో

# ఆలయాల్లో రద్దీ



**యాదగిరిగుట్ట,నవంబర్1:** కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహా విష్ణువు ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణ్యా మారుమోగాయి. యాదగిరిగుట్టతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. దీనిని చిలుకు ఏకాదశి కూడా అంటారు. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అన్న వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. యాదాద్రితో పాటు రత్నగిరి, నగరంలోని టిటిడి వెంకటేశ్వరాలయాలు, పాతబస్‌ఈ రంగనాథ ఆలయంలో రద్దీ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, చిన్నదూగం కూడలిలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు కోటబొమ్మాళి, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మండల ప్రాంతాల్లోనూ విష్ణు, శివ ఆలయాల్లో ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో సుమారు కిలోమీటర్ పొడవునా బారులు తీరారు. కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆసుపత్రి నుంచి శ్రేయాస్ అయ్యర్ డిశ్చార్జ్



టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్ సమయంలో గాయపడిన విషయం తెలిసిందే. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్ పట్టే ప్రయత్నంలో.. శ్రేయాస్ పక్కటెముకలకు బలమైన గాయమైంది. దీంతో వైద్య సిబ్బంది సహాయంతో శ్రేయాస్ గ్రౌండ్ వీడాడు. గాయం తీవ్రం కావడంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ట్రీట్మెంట్ అందించారు. తాజాగా శ్రేయాస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యం కుదుటపడిందని.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది. ఈ సందర్భంగా సిడ్నీ డాక్టర్ కొరొష్ హగిగి, అతడి వైద్య బృందానికి, అదేవిధంగా భారత్‌కు చెందిన డాక్టర్ దిన్షా పార్దీవాలాకు బీసీసీఐ ధన్యవాదాలు చెప్పింది. శ్రేయాస్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది. అయితే శ్రేయాస్ అయ్యర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ కొన్నాళ్లు సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. విమాన ప్రయాణం చేయొచ్చునని వైద్యులు చెప్పిన తరువాతే.. శ్రేయాస్ ఇండియాకి తిరిగి రానున్నాడు. ఇక తన హెల్త్‌పై సోషల్ మీడియా వేదికగా శ్రేయాస్ అయ్యర్ రెండ్రోజుల క్రితం స్పందించాడు. ప్రస్తుతం కోలుకుంటున్నాను. రోజురోజుకు మరింత మెరుగ్గా అనిపిస్తుంది. క్లిష్ట

# ప్రో కబడ్డీ లీగ్-12వ సీజన్ విజేత ఢిల్లీ

- ఉత్కంఠ పోరులో పుణేరి పల్టాన్‌పై విజయం!
- 12 సీజన్లలో రెండోసారి ఛాంపియన్‌గా దబాంగ్ ఢిల్లీ



ప్రో కబడ్డీ లీగ్-12వ సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ కేసీ విజేతగా అవతరించింది. ఢిల్లీలోని త్యాగరాజ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో 31-28 తేడాతో టేబుల్ టాపర్ పుణెరి పల్టన్‌ను ఓడించింది. ఫలితంగా ఆషు మాలిక్ కెప్టెన్సీలోని ఢిల్లీ రెండోసారి పీకేఎల్ టైటిల్ అందుకుంది. గతంలో 8వ సీజన్‌లో ఢిల్లీ ట్రోఫీ నెగ్గిన విషయం తెలిసిందే. ప్రస్తుత హెడ్ కోచ్ జోగిందర్ నర్వాల్ అప్పుడు ఆ జట్టుకు కెప్టెన్‌గా ఉండటం విశేషం. తద్వారా పీకేఎల్‌లో కెప్టెన్‌గా, హెడ్‌కోచ్‌గా టైటిల్ గెలిచిన రెండో వ్యక్తిగా జోగిందర్ నిలిచాడు. ఈ విజయంతో దబాంగ్ ఢిల్లీ ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. సీజన్ 2లో యు ముంబా తర్వాత, సొంతగడ్డపై ఆడుతూ ట్రోఫీ గెలిచిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. ఇదే మ్యాచ్‌లో ఢిల్లీ డిఫెండర్ ఫజల్ అత్రాచలి పీకేఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన విదేశీ ఆటగాడిగా నిలిచాడు. ఇక పుణెరి పల్టన్‌తో ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ఢిల్లీ రైడర్ నీరజ్ నర్వాల్ 8 పాయింట్లతో సత్తా చాటగా.. అజింక్య పవార్ 6 పాయింట్లతో రాణించాడు. మరోవైపు, పుణెరి పల్టన్ తరపున ఆదిత్య షిండే సూపర్ టెన్ సాధించినా.. అభినేష్ నాదరాజన్ 4 ట్యాకిల్ పాయింట్లతో మెప్పించినా ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ ఆరంభం నుంచి ఆధిపత్యం చెలాయించిన దబాంగ్ ఢిల్లీ ఫస్టాఫ్‌లో పుణేరి పల్టాన్ ఒకసారి ఆలౌట్ చేసి 20-14తో ఆధిక్యంలో నిలిచింది. తొలి అర్ధ భాగంలో రైడింగ్‌లో 13 పాయింట్స్ సాధించిన దబాంగ్ ఢిల్లీ.. 3 ట్యాకిల్ పాయింట్స్ అందుకుంది. సెకండాఫ్‌లో మాత్రం దబాంగ్ ఢిల్లీ అనూహ్యంగా తడబడింది. రైడర్స్ విఫలమవ్వడంతో ప్రత్యర్థి చేతిలో ఒకసారి ఆలౌట్ అయ్యింది. దాంతో స్కోర్లు సమమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ ఫజల్ అత్రాచలీ కీలక ట్యాకిల్ పాయింట్‌తో ఆధిక్యం అందించి విజయాన్ని ఖాయం చేశాడు. సెకండాఫ్‌లో దబాంగ్ 4 రైడింగ్ పాయింట్స్‌తో పాటు 5 ట్యాకిల్ పాయింట్స్ సాధించగా.. పుణేరి పల్టాన్ 8 రైడింగ్ పాయింట్స్‌తో పాటు 3 ట్యాకిల్ పాయింట్స్ అందుకుంది. ఫస్టాఫ్ వైఫల్యం పుణేరి పల్టాన్ ఓటమిని ఖరారు చేసింది. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన తెలుగు టైటాన్స్ క్వాలిఫయర్-2లోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే.



# చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్..

- ఆఖరి వన్డేలో ఇంగ్లాండ్ పై విజయం
- మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్

న్యూజిలాండ్ వన్డే టీమ్ చరిత్ర సృష్టించింది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. గత 42 ఏళ్లలో ఇంగ్లండ్‌ను క్లీన్ స్వీప్ చేయడం న్యూజిలాండ్‌కు ఇదే తొలిసారి. ఈ ఘనత సాధించిన కెప్టెన్‌గా మిచెల్ సాంట్నర్ చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్‌తో శనివారం జరిగిన ఆఖరి వన్డేలో 2 వికెట్ల తేడాతో విజయం సాధించడం ద్వారా న్యూజిలాండ్ ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 222 పరుగులు చేసింది. జెమీ ఓవర్టన్(62 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. జోస్ బట్లర్(56 బంతుల్లో 7 ఫోర్లతో 38), బ్రైడన్ కార్స్(30 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 36) విలువైన పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో బ్లయర్ టిక్నర్(4/64) నాలుగు వికెట్లు తీయగా.. జాకోబ్ డఫ్ఫీ(3/56) మూడు వికెట్లు పడగొట్టాడు. జాక్ ఫోల్కర్స్ రెండు వికెట్లు తీయగా.. మిచెల్ సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం న్యూజిలాండ్ 44.4 ఓవర్లలో 8 వికెట్లకు 226 పరుగులు చేసి గెలుపొందింది. రచిన్ రవీంద్ర(37 బంతుల్లో 7 ఫోర్లతో 46), డారిల్ మిచెల్(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 44) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో జెమీ ఓవర్టన్, సామ్ కరన్ రెండేసి వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను గెలిచిన న్యూజిలాండ్ 3-0తో సిరీస్ కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ చివరిసారిగా 1983లో జియోఫ్ హొవర్త్స్ సారథ్యంలో ఇంగ్లండ్ వైట్ వాష్ చేసింది. మళ్లీ ఇన్నాళ్లకు మిచెల్ సాంట్నర్ సారథ్యంలో ఈ ఘనతను అందుకుంది.

# రోహన్ బోపన్న ఆటకు గుడ్ బై

- ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్

భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ ఆటకు గుడ్‌బై చెప్పేశాడు. ఈ మేరకు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. సుదీర్ఘమైన కెరీర్‌లో తనకు సహకరించిన వాళ్లందరికీ, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. ఆయనకు స్టార్ అథ్లెట్లు సానియా మీర్జా, పీవీ సింధు శుభాకాంక్షలు తెలిపారు. 2002లో అరంగేట్రం చేసిన బోపన్న దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టెన్నిస్‌లో అనేక టోర్నమెంట్‌ల్లో ఆడాడు. కాగా, 45ఏళ్ల బోపన్న భారత్ తరపున గతేడాదే తరపున రిటైర్మెంట్ ప్రకటించినా, ఇప్పటిదాకా ప్రొఫెషనల్ గ్రాండ్‌స్లామ్ అలాగే %టూర్% టోర్నీల్లో కొనసాగాడు. ఇకపై టెన్నిస్‌కు సంబంధించి ఏ టోర్నీలోనూ బోపన్న బరిలో దిగడు. 'ఇక గుడ్ బై, కానీ ఇది ముగింపు కాదు. మనకు జీవితాన్నిచ్చిన దానికి వీడ్కోలు ఎలా పలుకుతాం అయితే 20ఏళ్ల ఈ సుదీర్ఘమైన జర్నీ తర్వాత రాకెట్‌ను వదిలేస్తున్నాను. ఇది రాస్తున్నప్పుడు నా నా హృదయం బరువెక్కింది. భారత్‌లోని కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైన నా ప్రయాణం ప్రపంచంలోని అతిపెద్ద టోర్నీల దాకా సాగడం అవాస్తంగా అనిపిస్తాయి. టెన్నిస్ ఒక ఆట మాత్రమే కాదు. నేను ఓడిపోయినప్పుడు నా బలాన్ని, ప్రపంచం నన్ను అనుమానించినప్పుడు నమ్మకాన్ని ఇచ్చింది"నా తల్లిదండ్రులే నా హీరోలు. నాకు మద్దతుగా ఉంటూ వాళ్లు ప్రతీది ఇవ్వడం వల్లే నేను నా కల నెరవేర్చుకోగలిగాను. నా కోసం మీరు చేసిన త్యాగాలు నేను మర్చిపోను. నా సోదరి రష్మీ అన్నింటిలోనూ నన్ను ప్రోత్సహించింది. అలాగే నేను సాధించిన ప్రతి విజయం వెనుక నా భార్య సుప్రియ ప్రేమ, ఓర్పు ఉంది. నేను గత సంవత్సరాల్లో నేను ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా కూతురు త్రిధ కోసమే ఆడాను. నువ్వు ప్రాణం' అని బోపన్న ఎమోషనల్ నోట్ పోస్టు చేశాడు. బోపన్న తన కెరీర్‌లో ఇప్పటి వరకూ 26 డబుల్స్ టైటిల్స్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కూడా అందుకున్నాడు. దీంతో పాటు డబుల్స్‌లో నెం.1 ర్యాంక్ సాధించాడు. 2017లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గానూ చరిత్రకెక్కాడు. 2018 ఆసియా గేమ్స్‌లో బోపన్న- దివిజ్ జోడీ పురుషుల డబుల్స్‌లో గోల్డ్ మెడల్ దక్కించుకుంది. 2022 ఆసియా గేమ్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ బోపన్న పసిడి దక్కించుకున్నాడు. 2010, 2023లో యూఎస్ ఓపెన్‌లో డబుల్స్ ఫైనల్ వరకూ చేరుకున్నాడు. ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో మూడుసార్లు (2013, 2015, 2023), ఫ్రెంచ్ ఓపెన్‌లో (2022, 2024) రెండుసార్లు డబుల్స్ సెమీస్‌కు అర్హత సాధించాడు. 2012, 2016 ఒలింపిక్స్‌లోనూ బోపన్న భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టెన్నిస్‌లో బోపన్న అందించిన సేవలకుగానూ భారత ప్రభుత్వం అతడికి 2018లో అర్జునా అవార్డు ప్రదానం చేసింది.



# రోహిత్, కోహ్లీల రికార్డులను బద్దలుకొట్టిన బాబర్

టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ ఆజం ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నారు. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో 11 పరుగుల ఇన్నింగ్స్‌తో బాబర్ ఆజం అత్యధిక పరుగులు చేసిన పురుషుల టీ20 అంతర్జాతీయ బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఈ క్రమంలో ఆయన భారత దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అధిగమించారు. పాకిస్తాన్ తరపున బాబర్ ఆజం టీ20లకు తిరిగి రావడం అంత గొప్పగా లేదు. అతను రెండు బంతుల్లో డకౌట్ అయి పెవిలియన్‌కు తిరిగి వెళ్ళాడు. అయితే, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని రెండో గేమ్‌లో ఈ కుడిచేతి బ్యాట్స్‌మెన్ కొంత సరిదిద్దుకున్నాడు. పాకిస్తాన్ 111 పరుగుల లక్ష్యాన్ని తొమ్మిది వికెట్లు చేతిలో ఉండగా, 41 బంతులు మిగిలి ఉండగానే ఛేదించడంతో 18 బంతుల్లో 11 పరుగుల అజేయమైన ఇన్నింగ్స్‌తో ఒక బౌండరీ సహాయంతో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ 11 పరుగుల ఇన్నింగ్స్ కారణంగా బాబర్ ఆజం ఒక అద్భుతమైన టీ20 రికార్డును సాధించాడు. భారతదేశానికి చెందిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అధిగమించాడు. బాబర్ 123 ఇన్నింగ్స్‌లలో 4234 పరుగులతో పురుషుల టీ20లలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను మాజీ భారత కెప్టెన్ రోహిత్‌ను అధిగమించాడు. రోహిత్ 151 ఇన్నింగ్స్‌లలో 4231 పరుగులు సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ 117 ఇన్నింగ్స్‌లలో 4188 పరుగులతో తన కెరీర్‌కు ముగింపు పలికాడు. బాబర్ (39.57) రోహిత్ (32.05) కంటే ఎక్కువ సగటును కొనసాగించినప్పటికీ అది విరాట్ (48.69) తో పోలిస్తే తక్కువ. ముగ్గురిలో రోహిత్ అధిక స్ట్రైక్ రేట్‌ను కొనసాగించాడు. బాబర్ డోనోవాన్ ఫెర్రేరా బౌలింగ్‌లో లాంగ్-ఆఫ్‌కు సింగిల్ తీసి అతను ఈ ఘనతను సాధించాడు.

# ప్రపంచ కప్ ఫైనల్ విజేతగా నిలిచేనా!



- ఓపెనింగ్ జోడీపైనే అందరి దృష్టి

మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు, దక్షిణాఫ్రికా జట్టు మధ్య డివై పాటిల్ స్టేడియంలో తలపడనున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమిండియా సెమీ-ఫైనల్‌లో చరిత్ర సృష్టించి ఫైనల్‌కు చేరుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 339 పరుగుల టార్గెట్ ఛేదించి టైటిల్ రేసులోకి వచ్చింది. మహిళల వన్డే చరిత్రలో ఇది అతిపెద్ద రన్ ఛేజింగ్. 7 సార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియాను ఓడించి భారత మహిళల జట్టు 3వసారి వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. దక్షిణాఫ్రికా జట్టు తొలిసారిగా ఫైనల్ చేరింది. టైటిల్ మ్యాచ్‌లో డివై పాటిల్ స్టేడియం పిచ్ రిపోర్ట్ కీలకం కానుంది. రెండు జట్ల ప్లేయింగ్ 11 మరియు మ్యాచ్ ప్రిడిక్షన్ వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. సెమీఫైనల్‌లో స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 127 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించింది. ఫైనల్‌లో కూడా మంధాన, హర్మన్ ప్రీత్, జెమీమా నుంచి ఈ తరహా ప్రదర్శనను ఆశిస్తున్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ టోర్నమెంట్‌లో రెండు, మూడు మ్యాచ్ లలో కీలక ఇన్నింగ్స్ ఆడినా జట్టు ఓటమిపాలైంది. కానీ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో 89 పరుగులు చేసి ఆకట్టుకుంది. ప్రతీకా రావల్ గాయంతో మరో ఓపెనర్ షెఫాలీ వర్మ భారత జట్టులోకి వచ్చింది. అయితే సెమీఫైనల్‌లో ఆమె కేవలం 10 పరుగులు చేసింది. ఫైనల్‌లో గెలవాలంటే షెఫాలీ, మరో ఓపెనర్ స్మృతి మంధానా మంచి ఓపెనింగ్ ఇవ్వడం చాలా ముఖ్యం. వీరిద్దరూ ఎటాకింగ్ బ్యాటింగ్ తో మొదలుపెట్టాలని అంతా ఆశిస్తున్నారు. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ఇన్నింగ్స్ ప్రారంభించనుంది. మొదట్లోనే భారత బౌలర్లు ఆమెను కట్టడి చేయాలి. లేకపోతే ఆమె సమస్యగా మారవచ్చు. సెమీఫైనల్‌లో ఆమె 169 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది. రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ మొట్లోనే సఫారీల వికెట్లు తీస్తే ప్రయోజనం ఉంటుంది. నల్లపురెడ్డి చరణి పరుగులు నియంత్రించడంలో సక్సెస్ అవుతోంది. దీప్తి శర్మ సెమీఫైనల్‌లో ఎక్కువ పరుగులు ఇచ్చింది. కానీ టోర్నమెంట్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రదర్శనలో రాణించింది. డివై పాటిల్ స్టేడియం పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కనుక ఫైనల్‌లో హై స్కోరింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్ల కంటే స్పిన్నర్లకు ఎక్కువ అనుకూలం. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్ రోజు వర్షం పడే అవకాశం ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 220. వాతావరణం విషయానికి వస్తే ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు 25 శాతం వర్షం పడే అవకాశం ఉంది. గంటకు 16 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయి. ఈసారి కొత్త ప్రపంచ ఛాంపియన్ జట్టును చూడనున్నాం. ఇరు జట్లు ఇప్పటివరకు ఒక్క టైటిల్ గెలవలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ అండ్ టీమ్ టైటిల్ గెలిచే అవకాశం 70 శాతం కంటే ఎక్కువ. భారత్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఇదే స్టేడియంలో ఓడించింది. హర్మన్‌ప్రీత్, జెమీమా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. హెడ్ టు హెడ్ గణాంకాల్లో భారత్ ముందంజలో ఉంది. అయితే దక్షిణాఫ్రికాపై ఒత్తిడి కూడా ఎక్కువగా ఉంటుంది. ఆ జట్టు తొలిసారిగా ఫైనల్ ఆడుతోంది. దాంతో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ ఛాంపియన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ నవంబర్ 2న డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు స్టార్ట్ అవుతుంది. టాస్ 2:30 గంటలకు వేస్తారు. మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో, లైవ్ స్ట్రీమింగ్ జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఎంత పవర్‌ఫుల్ జట్టో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పురుషుల క్రికెట్ అయినా.. మహిళల్లో అయినా ఆస్ట్రేలియా జట్టుకు తిరుగు లేదు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ టైటిళ్లన్నీ గెలవడంతో పాటు అత్యధిక ట్రోఫీలు అందుకున్న ఏకైక టీమ్‌గా ఆసీస్ చరిత్ర సృష్టించింది. ఏకంగా 6 వన్డే ప్రపంచకప్(1987, 1999, 2003, 2007, 2015, 2023)ట్రోఫీలను గెలుచుకున్న ఆస్ట్రేలియా.. ఒక టీ20 ప్రపంచకప్(2021), వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(2023), రెండు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ(2006, 2009), ఐసీసీ సూపర్ సిరీస్(2005)తో మొత్తం 11 టైటిళ్లను అందుకుంది.

# పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బ్జడెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్-ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.



# విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.

# రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల




నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.

# కథ పాతదే అయినా..జాతర కొత్తది

### - అభిమానులకు రవితేజ మాస్ జాతర

ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి.. ÷ట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.





# ఆదిసాయికుమార్ శంబాల ట్రైలర్ విడుదల

ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'శంబాల'. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలం అంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613